## క్లుప్తంగా

### మంత్రి రజిని పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**జగ్గయ్యపేటఅర్బన్:** ఈనెల 11 వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జగ్గయ్యపేట పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తొర్రగుంటపాలెంలో రూ.90 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జగ్గయ్యపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారని తెలిపారు. పట్టణంలో రెండు చోట్ల ఒక్కొక్కటి రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్లను, రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వాస్పత్రి అదనపు భవనాలను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రావు, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కుంచపు నారాయణ, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, బద్దునాయక్, గోగుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

నందిగామ ఏసీపీ జనార్ధననాయుడు



**కంచికచర్ల:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నందిగామ సబ్ డివిజన్ ఏసీపీ కె.జనార్ధన నాయుడు అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు జిల్లా రూరల్ జోన్ డీసీపీ వి.అజిత పర్యవేక్షణలో శనివారం ప్రజలతో హెల్మెట్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కంచికచర్ల కంచిలమ్మ చెరువుకట్ట నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు 300 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఎంసీలో ఏసీపీ మాట్లాడుతూ రహదార్లపై జరిగే ప్రమాదాలలో మరణాలు 66 శాతం హెల్మెట్ లేకపోవటం వల్లే జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నందిగామ సీఐ ఐవీ నాగేంద్ర కుమార్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు ఎస్‌ఐలు సుబ్రహ్మణ్యం, మహాలక్ష్మణుడు, పండుదొర, ఏఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.



# మట్టి పరిమళం పరిచయం చేసిన వైఎస్సార్

- నందిగామ రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా ఘనంగా మహానేత జయంతి
- పలుచోట్ల కేక్ కట్ చేసిన ఎమ్మెల్యేలు జగన్‌మోహనరావు, ఉదయభాను, ఎమ్మెల్సీ అరుణకుమార్
- అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానాలు



నందిగామ గాంధీ సెంటరులో వైఎస్సార్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కంచికచర్లలో మహానేత విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు



చందర్లపాడులో పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్



పెద్దాపురంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి



పెనుగంచిప్రోలు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ నాగమణి, ఎంపీపీ గాంధీ



వత్సవాయిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**నందిగామటౌన్:** అభివృద్ధి పేరుతో వ్యవసాయ రంగాన్ని విస్మరించి గ్లోబలైజేషన్ వెంట పరుగులు పెట్టిన పాలకులకు మట్టి వాసనను పరిచయం చేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు అన్నారు. స్థానిక గాంధీ సెంటర్‌లోనూ, పార్టీ కార్యాలయంలోనూ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్‌తో కలిసి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల కోట్లు వెచ్చించి సాగు, తాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి 80 శాతం మేర పనులను పూర్తి చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు పలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అనంతరం గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మాడుగుల నాగరత్నం, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్, నాయకులు గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, చిరుమామిళ్ల చైతన్య కుమార్, షేక్ ఫాతిమా, ఈశ్వరప్రగడ రంగారావు, అన్నం పిచ్చయ్య, నెలకుదిటి శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కంచికచర్లలో...**

**కంచికచర్ల:** రైతును రాజును చేయడానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వేసిన ప్రతి అడుగు ప్రజల గుండెల్లో రైతుబాంధవుడుగా నిలిపిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు స్థానిక నెహ్రూబొమ్మ సెంటర్‌లో శనివారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి, మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు వేల మందికి అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు, మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, సర్పంచి వేల్పుల సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, వైస్‌ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, వేమా రోజారమణి, వైఎస్సార్ సీపీ నాయకులు కాలవ పెదబాబు, కాలవ వాసుదేవరావు, పుల్లగూర బాబు, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, వేల్పుల శ్రీనివాసరావు, వేల్పుల రమేష్, దేవరకొండ గురవయ్య, ఎం.పాండురంగారావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, చింతా రవీంద్రనాథ్, గండేపల్లిలో సర్పంచ్ రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు ఎం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యరేణుక, చెవిటికల్లులో సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు, గొట్టుముక్కలలో మాజీ సర్పంచి గుదే రంగారావు, కీసరలో పేరం నర్సమ్మ, వేములపల్లిలో ఉయ్యూరు అనుమాయమ్మ, ఎస్.అమరవరంలో కోదాటి సీతారాం, రామకృష్ణ, కొత్తపేటలో ప్రత్తిపాటి సునీత, అబ్బూరి మల్లేశ్వరరావు, గనిఆత్కూరులో పాటిబండ్ల హరిజగన్నాధరావు, మోగులూరులో బండి మల్లికార్జునరావు, ఆవల స్వామ్రాజ్యం, మహానేత జయంతి వేడుకలు నిర్వహించారు.

**చందర్లపాడులో...**

**నందిగామ టౌన్(చందర్లపాడు):** మండల కేంద్రమైన చందర్లపాడుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేశారు. చందర్లపాడులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అరుణకుమార్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ వేల్పుల ఏశమ్మ, సర్పంచ్ కస్తాల పున్నమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎస్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, రాయల జానకి రామయ్య, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని ముప్పాళ్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, నాయకులు బండారుపల్లి కపిల్, నల్లాని అయ్యన్న, నల్లాని సాయి తదితరులు పాల్గొన్నారు. పొక్కునూరులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ అరుణకుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని మహేంద్ర, చల్లా శివయ్య తదితరులు పాల్గొన్నారు. కొడవటికల్లులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, నాయకులు వైఎస్ఎస్ ప్రసాద్, జానకిరామయ్య, రవిబాబు పాల్గొన్నారు. చందాపురం, అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్సీ అరుణకుమార్ పాల్గొన్నారు. నాయకులు కోవెలమూడి వెంకట నారాయణ, గరికపాటి భాస్కరం, చల్లా బ్రహ్మేశ్వరరావు, మంచాల చంద్రశేఖర్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, అన్నం పిచ్చయ్య, ఐలపోగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**వీరులపాడులో...**

**వీరులపాడు:** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దాపురం గ్రామ సచివాలయంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జగన్నాథపురంలో సర్పంచ్ బండి విజయ్‌పాల్ రెడ్డి, జుజ్జూరులో సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, వైస్ ఎంపీపీ నాగుల్ మీరా, నరసింహారావుపాలెంలో సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, అల్లూరులో సర్పంచ్ బండెల రాణి, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, ఎంపీటీసీ సభ్యురాలు మొండ్రు బాయమ్మ, గూడెం మాధవరంలో సర్పంచ్ బండి సునీత, ఎంపీటీసీ సభ్యురాలు బండి సీతామహాలక్ష్మి, జయంతిలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, సొసైటీ చైర్మన్ జంగా కోటిరెడ్డి, దొడ్డదేవరపాడులో సర్పంచ్ చెండ్యాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు, వి.అన్నవరంలో సర్పంచ్ జమ్ముల వరబాబు, పీఏసీఎస్ చైర్మన్ శేషగిరిరావు, పల్లంపల్లిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, కొణతాలపల్లిలో సర్పంచ్ నంద్రు సౌజన్య, ఎంపీటీసీ సభ్యురాలు అయిలూరి వెంకట్రావమ్మ, ఉప సర్పంచ్ అయిలూరి నర్సిరెడ్డి, వెల్లంకిలో సర్పంచ్ హుసేన్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి, దాచవరంలో సర్పంచ్ రామిశెట్టి రత్నప్రసాద్, తోట హరీష్, బోడవాడలో సర్పంచ్ శీలం సంధ్య, జమ్మవరంలో నాయకులు నన్నెబోయిన తిరుమలరావు, యాదాల దాసు, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, పొన్నవరంలో సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, చట్టన్నవరంలో సర్పంచ్ చలమల దుర్గయ్య, చౌటపల్లిలో సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, ఉప సర్పంచ్ కోట సంగయ్య, నందలూరులో నాయకులు జూపూడి బాబుతో పాటు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానేత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెనుగంచిప్రోలులో...**

**పెనుగంచిప్రోలు:** ప్రజల మనసెరిగిన పాలకుడు మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రాజన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించటంతో పాటు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతమ్మ ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు పోపూరి రమేష్, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, సొసైటీ అధ్యక్షుడు గింజుపల్లి నరసింహారావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కాకాని శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, ఉపసర్పంచ్ బాడిశ పాపారావు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**చిల్లకల్లులో...**

**చిల్లకల్లు(జగ్గయ్యపేట):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎస్సీ కాలనీలోని మహానేత విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, సచివాలయ కన్వీనర్ జానకిరామయ్య, నాయకులు వైకుంఠరావు, సైదేశ్వరరావు, ఇజ్రాయిల్, నాగబాబు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనుమంచిపల్లిలో సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి, రామచంద్రునిపేటలో సర్పంచ రామకృష్ణ, గండ్రాయి సర్పంచ్ కొత్తపల్లి లూర్దుమేరి, పోచంపల్లిలో బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, అగ్రహారంలో సర్పంచ్ ఆవుల శ్రీనివాసరావు, బూదవాడలో గ్రామ కన్వీనర్ భద్రాచలం, గౌరవరంలో సొసైటీ చైర్మన్ బాలసైదా, ఆయా గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జయంతి, రైతు దినోత్సవాలు నిర్వహించారు.

**వత్సవాయిలో...**

**వత్సవాయి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు జోరువానలో సైతం శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వత్సవాయిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, గ్రామ పార్టీ, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, వత్సవాయి సర్పంచి భూక్యా సీతమ్మ, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి దబ్బాకుపల్లిలో సర్పంచ్ కొట్టె నగేష్, వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌బాబు, ఏఎంసీ డైరెక్టర్ పండగ శ్రీను, షేక్ రబ్‌హుస్సేన్, పెంట్యాలవారిగూడెంలో సర్పంచి వడ్డే పరమయ్య, పోలంపల్లిలో సొసైటీ అధ్యక్షుడు కాటేపల్లి రవి, వేములనర్వలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాదిలి పద్మాలక్ష్మీనారాయణ, కంభంపాడులో నరాల మధుసూదనరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, మక్కపేటలో సర్పంచి గుడేటి శారమ్మ, సొసైటీ అధ్యక్షుడు కొండబోలు బ్రహ్మం, కనగాల రమేష్, భీమవరంలో సర్పంచ్ భీమాల సుజాత, నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, ఇందుగపల్లిలో కిలారు హనుమయ్య, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కృష్ణారావు గోపినేనిపాలెం కామినేని రాంబాబు, సర్పంచి బాణావతు శ్రీను, లింగాలలో కనకచందరరావు, జీవరత్నం, వెంకటకృష్ణ, చిన్నమోదుగపల్లి, పెద్దమోగుదపల్లి గ్రామాల్లో సర్పంచులు నేలవెల్లి వెంకటప్పయ్య, కల్యాణం సాగర్ మంగొల్లులో సామినేని లక్ష్మీనారాయణ, అన్నెపాక నరసింహారావు, తాళ్లూరులో నలజాల నారాయణ, కన్నెవీడు, శింగవరం గ్రామాల్లో సర్పంచులు చావా దుర్గారాణి, పొన్నపూల ప్రశాంతి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్‌లు కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి, గుత్తా శంకరరావు, భూక్యా రాజానాయక్, ఎం.రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పేటలోని పార్టీ కార్యాలయం వద్ద నివాళులర్పించి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

**జగ్గయ్యపేటఅర్బన్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా నేటికీ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుని చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పట్టణంలో శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉదయభాను గృహం నుంచి బైకులు, కార్లతో ర్యాలీగా బయలుదేరి ముందుగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ఉదయభాను, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం రీజనల్ కోఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి విలియంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి ఉదయభాను, పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బలుసుపాడు సెంటర్‌లో, క్రిస్టియన్‌పేటలో, కోదాడ రోడ్‌లో, బ స్టాండ్ సెంటర్‌లో, బైపాస్ రోడ్ వైఎస్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహాలకు ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పశువుల సంక్షేమానికి వ్యాధి నిర్ధారణ కేంద్రాలు

ప్రభుత్వ విప్ ఉదయభాను



పేట పశు వైద్యశాలలో పశువుల రోగ నిర్ధారణ కేంద్రాన్ని ప్రారంభించిన ఉదయభాను, పశువైద్యాధికారులు

**జగ్గయ్యపేటఅర్బన్:** పశువుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అందుకోసం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పశువుల రోగ నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటుచేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. స్థానిక సత్యనారాయణపురం రోడ్డులోని పశువైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ వైఎస్సార్ నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఎమ్మెల్యే ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పశువైద్యశాలల్లో పశువుల రోగ నిర్ధారణ కేంద్రాలను ప్రారంభించామన్నారు. పశుపోషకుల ఇంటి ముంగిటే మూగ జీవాలకు మెరుగైన వైద్యసేవలందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసువచ్చారన్నారు. ఒక్కో ల్యాంబ్‌కు రూ.10 లక్షల విలువైన శాస్త్రీయ పరికరాలు సరఫరా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పందుల రోశయ్య, నాయకులు ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, షేక్ మొహిద్దీన్, గోగుల వెంకయ్య, కొత్తా పురుషోత్తం, వెటర్నరీ డీడీ వెంకటేశ్వరరావు, ఏడీ భవానిప్రసాద్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పశుపోషకుల సంక్షేమానికి సీఎం కృషి

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

**నందిగామటౌన్:** పశు పోషకుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు అన్నారు. స్థానిక రామన్నపేట రోడ్డులోని పశు వైద్యశాలలో ఆర్ఐడీఎఫ్ నిధులు రూ.16.10 లక్షల వ్యయంతో నిర్మించిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధులను నిర్ధారించటం వల్ల సకాలంలో తగిన వైద్యమందించేందుకు వీలుంటుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో సైతం పశువులకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు మొబైల్ పశువైద్యశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రయోగశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, గద్దె రమేష్, మారం అమరయ్య, నాదెండ్ల నరేంద్ర, పశువైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ దేవతకు జలాభిషేకం

**నందిగామ:** వర్షాలు కురవాలని కోరుకుంటూ మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో శనివారం గ్రామదేవతకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటి నుంచి పవిత్రంగా తీసుకువచ్చిన జలాలతో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు.

### గంజాయి స్వాధీనం

**నందిగామ:** ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి 105 గ్రాముల గంజాయిని శనివారం నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పండు దొర తెలిపిన సమాచారం ప్రకారం పట్టణ శివారులోని చందాపురం ఫ్లైఓవర్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వీరులపాడు మండలం పొన్నవరానికి చెందిన వారి వద్ద 105 గ్రాముల గంజాయి గుర్తించారు. తహసీల్దార్ నరసింహారావు సమక్షంలో గంజాయిని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### పర్యాటక కేంద్రంగా పేట చెరువు అభివృద్ధి

**జగ్గయ్యపేటఅర్బన్:** జగ్గయ్యపేట ఊర చెరువును అభివృద్ధిపరచి పర్యాటక కేంద్రంగా రూపొందించనున్నట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. స్థానిక చెరువు బజారులో సుమారు రూ.10 కోట్లతో అభివృద్ధిపరచనున్న ఊర చెరువు పనులను శనివారం ఎమ్మెల్యే ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో జగ్గయ్యపేట పట్టణంలో ఊర చెరువును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్, ఖమ్మంలోని లకారం పార్కు మాదిరిగా చుట్టూ వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ, ఓపెన్ జిమ్, బోటు షికారు వంటివి ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.